మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

కారేపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, మార్చి 29: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లిలోని జామే మసీద్‌లో శనివారం ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో జామే మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల: ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

కొణిజర్ల, మార్చి 29: మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు రంజాన్ పండుగ పురస్కరించుకొని మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

పిండిప్రోలులో..

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, మార్చి 29: మండలంలోని పిండిప్రోలులో శనివారం రాత్రి ముస్లింలకు గౌతమి విద్యాసంస్థల అధినేత ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంపాటి బాబురావు. సలీం, రషీద్, నజీర్, మసూద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

రంజాన్ తోఫా అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, మార్చి 29: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి శనివారం ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ కిశోర్, భూక్యా పూల్‌చంద్, బానోత్ హరి, కొండల్, పెద్ది సైదులు, ముస్లింలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బోనకల్లు, మార్చి 29: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని సీపీఎం నాయకులు బంధం శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం సీపీఎం రామాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుంకర నరేశ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు 16 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేశ్, మాజీసర్పంచ్‌లు ఎడ్లపల్లి రామారావు, కొండ నాగేశ్వరరావు, నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మేకల ఉప్పలయ్య, మేకల రామకృష్ణ, మేకల లక్ష్మీనారాయణ, కొమ్మినేని సైదేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాల్లో 'సాయిస్ఫూర్తి' ప్రతిభ

సత్తుపల్లిటౌన్, మార్చి 29: జేఎన్‌టీయూ ప్రకటించిన బీటెక్ నాల్గో సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ట్రిపుల్‌ఈలో వాడవల్లి అనూష 8.38 ఎస్‌జీపీఏ, నిమ్మటూరి హేమమాళిని 8.05, మెకానికల్ ఇంజినీరింగ్‌లో దేవత మోక్షిత 8.43, కర్రీ శ్యామ్యూల్ 7.71, ఈసీఈలో రిమ్మనపూడి చైత్రిక 8.67, షేక్ కరిష్మా 8.48, గోనెల స్వాతి 8.43, సీఎస్‌ఎలో సయ్యద్ రుమానాతహ్రీన్ 8.62, కడెం నవ్య 8.52 ఎస్‌జీపీఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **REDDIMALLA NAGESWAR RAO**(OLD NAME) S/O. VEERAIAH, R/O. H.NO.1-34, CHEGOMMA VILLAGE, MAIN ROAD, KUSUMANCHI MANDAL, KHAMMAM DIST, HERE CHANGED MY NAME AS **REDDYMALLA NAGESWARA RAO** (NEW NAME) FOR ALL PURPOSES.
Kmm

PLOT FOR SALE

★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

ఉగాది రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

- అదేరోజు నుంచి సన్నబియ్యం సరఫరా
- ఖమ్మం నగరానికి రింగ్‌రోడ్ ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉగాది పర్వదినం నాడు ఖమ్మంజిల్లాలో నూతన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, సీఎం మొదటి దశ కింద భూ సేకరణకు రూ.34 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్నబియ్యం సరఫరా ఉగాది నుంచే ఇవ్వాలని నిర్ణయించామన్నారు. మార్చి నెలాఖరు నాటికి రైతుభరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పలు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో రూ.220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల పుట్‌పాత్ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి సహకరించాలని కోరారు.

సెలవుల్లో డీఈవో

ఖమ్మం అర్బన్, మార్చి 29 : జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ ఇంట్లో శుభకార్యం ఉండటంతో వారంరోజులపాటు సెలవుకు దరఖాస్తు చేయగా ఉన్నతాధికారుల నుంచి అనుమతి లభించింది. 10 పరీక్షల్లో భాగంగా చివరి పరీక్ష సోషల్ మిగిలి ఉండటంతో వచ్చేనెల 5వ తేదీ వరకు డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణను ఇన్‌చార్జి డీఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మేడే పురస్కారాలకు నామినేషన్లు

మామిళ్లగూడెం, మార్చి 29: మే డే సందర్భంగా అందించే శ్రమశక్తి పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కోసం ఏప్రిల్ 10వ తేదీలోపు నామినేషన్లు సమర్పించాలని కార్మికశాఖ ఉప కమిషనర్ కె.విజయభాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన నిర్వహించే వేడుకల్లో పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం కార్మికశాఖ ఉప కమిషనర్ కార్యాలయంలో నామినేషన్లు అందించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, మార్చి 29: హైదరాబాద్ స్కూల్ ఆఫసన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా బీసీ అభ్యర్థులకు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఒక నెలరోజులపాటు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత ట్రైనింగ్ అందించనున్నట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి ఎన్.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు వెంటనే ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్‌మెంట్ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసి 26ఏళ్లలోపు ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా సమర్పించాలని కోరారు. దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఏప్రిల్ 12వ తేదీన ఆన్‌లైన్ పరీక్షలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకేంద్రంలో నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 040-29303130కు సంప్రదించాలని సూచించారు.

ఎల్ ఆర్ ఎస్ గడువు పొడిగించాలి

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 29 : ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ గడువును పెంచాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలు ఉన్న భూములకు కూడా పరిష్కారం చూపాలన్నారు. నాయకులు వై.విక్రమ్ ఎంఏ జబ్బర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీటీవోగా వరప్రసాద్

రఘునాథపాలెం, మార్చి 29 : జిల్లా రవాణా శాఖ ఇన్‌చార్జి అధికారి వాకదాని వెంకటరమణ 17రోజుల పాటు సెలవుల్లో ఉండనున్నారు. తన సొంత పనుల నిమిత్తం ఏప్రిల్ 2 నుంచి 18వ తేదీ వరకు సెలవులను కోరుతూ రవాణాశాఖ కమిషనర్ సురేంద్రమోహన్‌కు అర్జీ పెట్టుకున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి డీటీవోకు సెలవులను మంజూరు చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో వైరా రవాణాశాఖ కార్యాలయంలో సీనియర్ ఎంఈవోగా పనిచేస్తున్న వరప్రసాద్‌కు ఖమ్మం డీటీవోగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్వర్వుల్లో పేర్కొన్నారు.

ట్రైసైకిళ్ల పంపిణీ

కూసుమంచి(నేలకొండపల్లి), మార్చి 29: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గోకినేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్‌రెడ్డి శనివారం ట్రైసైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, ఎంఈవో చలపతిరావు, ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేశ్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, కొమ్మినేని అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ఉగాది, రంజాన్ వేడుకలు

ఖమ్మం అర్బన్:సర్వజ్ఞ స్కూల్‌లో ఉగాది, రంజాన్ వేడుకలు, రెజొనెన్స్‌శ్రీనగర్‌లో ఉగాది వేడుకలు

ఖమ్మం అర్బన్/కారేపల్లి, మార్చి 29 : ఖమ్మం నగరంలోని విద్యాసంస్థల్లో ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమాల్లో స్కూల్స్ యాజమాన్యాలు పాల్గొన్నాయి.

కారేపల్లి: వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఖమ్మం అర్బన్: స్మార్ట్‌కిడ్జ్‌లో రంజాన్ వేడుకలు

హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్‌లో ఫేర్‌వెల్ వేడుకలు

ఫేర్‌వెల్ వేడుకల్లో చిన్నారులు

ఖమ్మం రూరల్, మార్చి 29: మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో శనివారం ఫేర్‌వెల్ వేడుకలు జరిగాయి. టెన్త్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. హార్వెస్టు గ్రూప్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ , డైరెక్టర్ పార్వతిరెడ్డి మాట్లాడుతూ నేటి విద్యావిధానం వేరని, రాబోయే కళాశాల విద్యా విధానం వేరుగా ఉంటుందన్నారు. చదువుతోనే భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, ఈ విషయంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మల్లెం ప్రీతి, చందన, రవిశంకర్, యాకయ్య, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాల్లో 'బొమ్మ' ప్రతిభ

విద్యార్థులతో బొమ్మ కళాశాల యాజమాన్యం

ఖమ్మం అర్బన్, మార్చి 29 : ఖమ్మం నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు బీటెక్ చివరి సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటారని చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు శనివారం తెలిపారు. మేఘన 83.3 శాతం, నందన 83.3, శేఖర్ 81.6, దీక్షిత 80, మహాలక్ష్మి 80శాతంతో రాణించారన్నారు. విద్యార్థులను వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎస్‌బీఐటీలో ప్రత్యేక శిక్షణ

విద్యార్థులతో కళాశాల చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం అర్బన్, మార్చి 29 : ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఐబీఎం కంపెనీ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై శనివారం ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. సీఎస్ఈ, ఈసీఈ చివరి సంవత్సరం విద్యార్థులకు 42 గంటల ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, నల్లమల కిరణ్, సాయి కిషోర్, గౌస్‌పాషా పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జి బాధితులను ఆదుకోవాలి

తహసీల్దాకు వినతి పత్రం అందిస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఖమ్మం రూరల్, మార్చి 29: మున్నేటిపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి వల్ల అనేక మంది నిరుపేదలకు ఆవాసాలు లేకుండా పోతున్నాయని వారిని ఆదుకోవాలని తహసీల్దార్ పీ రాంప్రసాద్‌కు కేవీపీఎస్ నాయకులు కోరారు. శనివారం జలగంనగర లోని కేబుల్ బ్రిడ్జి నిర్వాసితులను సంఘం పాలేరు నియోజకవర్గం కార్యదర్శి కొమ్ము శ్రీను ఆధ్వర్యంలో కలిసి పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాయంలో తహసీల్దార్‌ను కలిసి బాధితుల తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ దశాబ్దాలుగా నివాసముంటున్న 150మంది నిరుపేదలు కేబులు బ్రిడ్జి నిర్మాణం వల్ల రోడ్డు మీద పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వారికి పునరావాసం కల్పించి, నష్ట పరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆరెంపుల ఉపేందర్, పగిడిపల్లి వెంకట్రావ్, నాగేశ్వరరావు, సాలయ్య, బాలయ్య, బాలరాజ్, రామనాథం, శ్రీను, బ్రహ్మం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, మార్చి 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరంకు రూ.12 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆమె మాట్లాడుతూ ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు, మంచినీళ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు చూసుకోవాలని, ఏమైనా బ్యాంకు అకౌంట్ సమస్యలుంటే తెలపాలన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అందుతాయనితెలిపారు. కార్యక్రమంలో రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు భరత్‌కుమార్, ఒగ్గు భూపతిరెడ్డి, హులవత్ అర్జున్, ధరావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించినందుకు ధన్యవాదాలు

మామిళ్లగూడెం, మార్చి 29 : జిల్లాలోని గ్రానైట్ ఫ్యాక్టరీస్‌కు చెల్లించాల్సిన సబ్సిడీ రాయితీలు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర గ్రానైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటిబండ్ల యుగేంధర్, ప్రధాన కార్యదర్శి కమర్తపు గోపాలరావుతో కలిసి మాట్లాడారు. జిల్లాలో ఎంతోమంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రానికే తలమానికంగా ఉన్న గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయన్నారు. సమావేశంలో సాధు రమేష్‌రెడ్డి, తమ్మినేని సాగర్, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి

సత్తుపల్లిటౌన్, మార్చి 29: సింగరేణిలో అత్యధిక ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాది, మేనేజర్ రాజేశ్వరరావుకు శనివారం ఐఎన్‌టీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులు సాధించారన్నారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లకు, ఉద్యోగులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, అధికారులకు సింగరేణి కోల్‌మెన్స్ లేబర్ యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగప్రకాశ్, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, జేవీఆర్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేశ్, ఐవీ.రెడ్డి, నాయకులు రషీద్, చంద్రశేఖర్, బాలకృష్ణ, రామచందర్ పాల్గొన్నారు.

దళితవాడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

ఖమ్మం రూరల్, మార్చి 29: దళితవాడలకు ప్రత్యేక నిధులు కెటాయించాలని కులవివక్ష వ్యతిరేఖ పోరాట సమితి పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు శ్రీను, పాపిట్ల సత్యనారాయణ అన్నారు. శనివారం వరంగల్ క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో ఆరెంపుల ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో 125 దళితవాడలు ఉన్నాయన్నారు. నేడు ఆ వాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యజమానులకు ఇందిరమ్మ ఇండ్లు, కాలనీలో సీసీరోడ్డు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, నందిగామ కృష్ణ, వెంకట్రావ్, సారయ్య, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే తమ లక్ష్యం

మధిర, మార్చి 29: రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తామని, రైతుల అభివృద్ధే తమ లక్ష్యమని మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం సొసైటీలో జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. సంఘంలో 488 మంది రైతులకు రుణమాఫీ కింద రూ.3.29 కోట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిష్టార్ ఏడుకొండలు, గోపిరెడ్డి, సంఘట సెక్రటరీ డీ.శ్రీనివాస్, స్టాఫ్‌అసిస్టెంట్ నాళ్ల సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేసీ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే

ఖమ్మం అర్బన్, మార్చి 29 : ఖమ్మం నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళాశాలలో శనివారం ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైర్మన్ గుండాల కృష్ణ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ లింగయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సన్మానం

ఎర్రుపాలెం, మార్చి 29: మధిర బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రుపాలెం మండలానికి చెందిన న్యాయవాది గంధం శ్రీనివాసరావును నవతరం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. కార్యక్రవంలో నవతరం అధ్యక్షుడు కోట లోకేశ్, ప్రధాన కార్యదర్శి మేకల రమేశ్, గౌరవ సభ్యులు సగ్గర్తి ముత్యాలరావు, బొగ్గుల నారాయణరెడ్డి, వెంకన్న, లాలు పాల్గొన్నారు.

బాలబాలికల హక్కులను హరిస్తే చట్టరీత్యా చర్యలు

కూసుమంచి, మార్చి 30: బాల బాలికలకు ఉన్న ప్రత్యేక చట్టాలు వారి రక్షణకు కవచాలని వాటిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని, బాలలను పనుల్లో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల స్పెషలాఫీసర్, సివిల్ సప్లయ్ డీఎం శ్రీలత హెచ్చరించారు. శనివారం కూసుమంచిలో జరిగిన బాలల పరిరక్షణా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏవో రామడుగు వాణి, ఎస్సై నాగరాజు, ఏసీడీపీవో ఉదయశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

గోశాలకు దాణా వితరణ

రఘునాథపాలెం, మార్చి 29: ఖమ్మం నగరానికి చెందిన స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో నగరంలోని పలు గోశాలలకు శనివారం దాణా వితరణ చేశారు. గొల్లగూడెంలోని శ్రీకృష్ణ గోశాల, టేకులపల్లిలోని శ్రీవెంకటేశ్వర మందిరం గోశాలకు అందజేసినట్లు చైర్మన్ తూములూరి లక్ష్మీనర్సింహారావు తెలిపారు. సమితి సభ్యులు నారాయణరావు, శ్రీనివాసరావ